# DONORS HELP OUT IS APPRECIABLE

During this pandemic, we should appreciate the people coming forward to help said Collector. Anita Ramachandran. Divis laboratories of Choutuppal donated Oxygen cylinders' of cost 26 lakhs to collectorate office. In this regard collector said that 50 Oxygen cylinders will be given to AIIMS Bibinagar, 30 cylinders to Bhongir Area hospital and 20 cylinders to Alair PHC. The occassion was graced by AIIMS Director Dr. Vikas Bhatia, Additional collector Bheemya Nayak, Divis Laboratories Deputy General Manager Shri. Sudhakar, Shri. Krishna and Dr. Ravi Prakash and Dr. Praveen etc..

## దాతల సహకారం అభినందనీయం

**కలెక్టర్ అనితా రామచంద్రన్**

**భువనగిరి రూరల్, మే 29:** కరోనా వైరస్ విజృంభిస్తున్న విపత్కర పరిస్థితుల్లో దాతలు అందించిన సహకారం అభినందనీయమని కలెక్టర్ అనితా రామచంద్రన్ అన్నారు. చౌటుప్పల్ దివీస్ ల్యాబొరేటరీస్ రూ.26లక్షల విలువైన ఆక్సిజన్ సిలిండర్లును కలెక్టర్‌కు ఆ సంస్థ ప్రతినిధులు కలెక్టరేట్‌లో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కరోనా బాధితులకు ఆక్సిజన్ సిలిండర్లు ఎంతగానో అవసరమన్నారు. 50 ఆక్సిజన్ సిలిండర్లను బీబీనగర్ ఎయిమ్స్‌కు, 30 భువనగిరి ఏరియా ఆస్పత్రికి, 20ఆలేరు సీహెచ్‌సీ ఆస్పత్రులకు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, అదనపు కలెక్టర్ ఎం.భీమ్యానాయక్, దివీస్ ల్యాబొరేటరీస్ డిప్యూటీజనరల్ మేనేజర్ సుధాకర్, కృష్ణ, వైద్యులు రవిప్రకాశ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు ఆక్సిజన్ సిలిండర్లను అందజేస్తున్న దివీస్ ల్యాబొరేటరీస్ ప్రతినిధులు